
నింబోలిఅడ్డ మహాకాళి అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న ఆలయ ధర్మకర్త రాజేందర్ పటేల్‌గౌడ్


కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాల్లో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ


అంబర్‌పేట మహాకాళి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్


కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్


ముషీరాబాద్‌లో అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న మహిళలు

అమ్మకు బోనం

- ఆలయాల వద్ద భక్తుల రద్దీ
- ఫలహారపు బండ్ల ఊరేగింపులో యువత సందడి

ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయాలకు ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారికి బోనం, శాఖ పెట్టి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం ఫలహారంబండ్లు, తొట్టెల ఊరేగింపులు పోతరాజుల విన్యాసాలు, డప్పు దరువుల నడుమ ఘనంగా నిర్వహించారు.

- అంబర్‌పేట మహాకాళి ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రోహిన్‌రెడ్డి, కార్పొరేటర్లు పద్మావెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ గౌడ్, దూసరి లావణ్య, అమృత, కన్నె ఉమాదేవి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డీపీ రెడ్డి, వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.
- ముషీరాబాద్ నియోజకవర్గంలో బోనాల వేడుకల్లో లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్లు రచనశ్రీ, రవిచారి, సుప్రియాగౌడ్, పావని, మాజీ కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, టి.రవీందర్, జి.వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ముఠా జైసింహ, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


ముషీరాబాద్ మహాకాళి దేవాలయంలో ఎంపీ కె.లక్ష్మణ్ తదితరులు


మేడిబావి బస్తీలో అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జైసింహ తదితరులు


బతుకమ్మకుంట మైసమ్మ దేవాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్ తదితరులు


కవాడిగూడ సింగాడికుంట ఎల్లమ్మ ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సోషల్ వర్కర్ ఆకుల ప్రవీణ్ కుటుంబసభ్యులు


గోల్నాక శ్రీలక్ష్మీనగర్‌లోని శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించడానికి వచ్చిన మహిళలు


కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు


జవహర్‌నగర్‌లోని అమ్మవారి ఆలయంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, బీజేపీ నాయకులు ఉమేష్, రత్నసాయిచంద్


మేడిబావి బస్తీ పోచమ్మ ఆలయంలో ముషీరాబాద్ సీఐ రాంబాబు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు తదితరులు


బోనాల వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా తదితరులు


చిక్కడపల్లిలో జోగినితో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్న కాంగ్రెస్ రాజీవ్‌గాంధీ సంఘటన విభాగ్ రాష్ట్ర చైర్మన్ శంకర్, చంద్రకళ తదితరులు


గోల్నాక శాంతినగర్‌లోని నల్లపోచమ్మ ఆలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి తదితరులు


అంబర్‌పేట మహాకాళి ఆలయంలో బోనంతో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి


బోనంతో వస్తున్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జ్ఞానేశ్వరి


గాంధీనగర్ డివిజన్ అన్నానగర్ బస్తీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మారిశెట్టి నర్సింగ్‌రావు


కట్టమైసమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఈవో సాంబశివరావు పూజలు


వీరన్నగుట్ట అమ్మవారి ఆలయంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తదితరులు


అంబర్‌పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, బీజేపీ యువమోర్చా నగర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ తదితరులు


గాంధీనగర్ డివిజన్ పీపీ గిరినగర్‌లో అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ జనరల్ బంటారం యాదగిరిగౌడ్, మాజీ కార్పొరేటర్ అరుణాజయేందర్‌బాబు తదితరులు


బాగ్‌లింగంపల్లిలోని ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్ తదితరులు


రాంనగర్ పోచమ్మ ఆలయంలో బీఆర్‌ఎస్ నగర నాయకుడు నాగేష్‌ముదిరాజ్ తదితరులు

గాయనీగాయకులను ప్రోత్సహించాలి

చిక్కడపల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): గాయనీగాయకులను ప్రోత్సహించాలని ఎస్‌బీఐ మాజీ ఏజీఎం చింతలపూడి త్రినాథరావు సూచించారు. ఆశ్రిత మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సిటీకల్చరల్ సెంటర్‌లో పాటల పల్లకి సీజన్-5 పేరిట సినీ సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకురాలు ఆశ్రితతో పాటు శారద, సీవీ, రవి, శ్రవణ్, శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, మధు, స్వప్న, స్వాతి, ప్రియ, వసంతలక్ష్మి, దేవా, కాష్, రామ్ తదితరులు గీతాలు మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా గాయనీగాయకులను అభినందించిన త్రినాథరావు మాట్లాడుతూ వర్ధమాన గాయనీగాయకులు పాటలు గానం చేసి గొప్పగా రాణిస్తున్నారని ప్రశంసించారు.


గాయనీగాయకులతో త్రినాథరావు

కులగణన తర్వాతే
స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బర్కత్‌పుర, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కులగణన చేపట్టి, పూర్తి చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాలు, 22 బీసీ కుల ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 20శాతానికి కుదించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి న్యాయపరమైన అడ్డంకులు ఏమీ లేవన్నారు. కులగణన చేపట్టకుండా, రిజర్వేషన్ల శాతాన్ని పెంచకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, దీనిని తీవ్రంగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, సి.రాజేందర్, జిల్లపల్లి అంజి, బిల్లా దీపిక, పగిళ్ల సతీష్, మోది రాందేవ్, మట్టా జయంతిగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

సామాజిక సేవలో ముందంజలో ఆర్యవైశ్యులు

ముషీరాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంతోపాటు సామాజిక సేవా రంగాల్లో ముందుంటూ ఆర్యవైశ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌లోని వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన టీజీ లక్ష్మీ వెంకటేష్ హాస్టల్ భవనాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గంజి రాజమౌళిగుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తూ ఉన్నత విద్య అభ్యసించేలా వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, కార్పొరేటర్లు సుప్రియా నవీన్ గౌడ్, రవిచారి, వాసవీ ఆర్యవైశ్య ట్రస్ట్ నాయకులు రమేష్ గెల్లీ, గౌరీ శ్రీనివాస్, అనంత దయాకర్, సుబ్బారావు, ప్రభాకర్, సత్తయ్య, రామకృష్ణ, సుధాకర్, రమేషరాం, విలాస్ పాల్గొన్నారు.


హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, తదితరులు

కళారత్న జాతీయ పురస్కారం ప్రదానం

రాంనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాష సంస్కృతి, సంప్రదాయాల వికాసం కోసం ఫిలాంత్రోఫిక్ ఆఫ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా విశేషంగా కృషి చేసిన ప్రముఖ సాహితీవేత్త, సామాజిక సేవకుడు అద్దంకి రాజయోనక్‌కు ఇండో కెనడియన్ జాతీయ కౌన్సిల్ ఆధ్వర్యంలో కళారత్న జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆదివారం రాంనగర్‌లోని తన కార్యాలయంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపకులు రొయ్యూరి శేషసాయితో కలిసి రాజయోనక్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు అద్దంకి రాజుయోనక్ సేవలను కొనియాడారు. అనంతరం అవార్డు గ్రహీత మాట్లాడుతూ తాను చేసిన సేవలకు గాను ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు. అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు.


రాజయోనక్‌కు పురస్కారం అందజేస్తున్న బండారు దత్తాత్రేయ, శేషసాయి తదితరులు

మేదర బస్తీ పోచమ్మ ఆలయం ముఖద్వారం ప్రారంభం

రాంనగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్‌లోని మేదరబస్తీలో గల పోచమ్మ దేవాలయానికి జంటనగరాల మహేంద్ర సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నగర నాయకుడు రేషం మల్లేష్ తన తండ్రి రేషం కిష్టయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పోచమ్మ దేవాలయ ముఖ ద్వారాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ నల్లపోచమ్మ ఆలయ ముఖ ద్వారం నిర్మించిన రేషం మల్లేష్ కుటుంబసభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషం మల్లేష్ తల్లి లక్ష్మి, కుటుంబసభ్యులు వినోద్‌కుమార్, మణికంఠ, సాయికిరణ్, బీఆర్‌ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, బస్తీవాసులు పాల్గొన్నారు.


పోచమ్మ ఆలయం ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ముఠా గోపాల్, వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠా జైసింహ, రేషం మల్లేష్ తదితరులు

మాజీ మంత్రి హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వెంకన్నగౌడ్

బర్కత్‌పుర, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. అనుచిత వాఖ్యలను ఉపసంహరించుకోకపోతే హరీష్‌రావు కార్యక్రమాలను అడుగడుగునా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆదివారం కాచిగూడలోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసిన మంత్రి కోమటిరెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆఫ్ నాలెడ్జి అని విమర్శించడం సరైంది కాదని ఆయన అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మల్లేష్‌యాదవ్, కార్యదర్శి లింగస్వామియాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి

- వినియోగదారుల మండలి డిమాండ్

చిక్కడపల్లి, జూలై 28(ఆంధ్రజ్యోతి): పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తేవాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధానకార్యదర్శి సాంబరాజు చక్రపాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం గోల్కొండ చౌరస్తాలోని మండలి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఉన్నటువంటి సుమారు 140 కోట్ల వినియోగదారులను పెట్రోల్, డీజిల్ అధిక ధరలు ఆందోళనకు గుర్తు చేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో ఒకే పన్ను విధానం జీఎస్టీని అమలులోకి తెచ్చిన ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి పన్నుల భారాన్ని తగ్గించుకునేందుకు ఎందుకు ప్రయత్నం చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వినియోగదారుల మండలి దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తెస్తే వాటి ధరలు తగ్గుతాయని తద్వారా ప్రతి వస్తువు ధర తగ్గుతుందని అన్నారు. సమావేశంలో మండలి సభ్యులు పాల్గొన్నారు.

'రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే ఫ్లెక్సీల ధ్వంసం'

బర్కత్‌పుర. జూలై 28 (ఆంధ్రజ్యోతి): రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే గుర్తుతెలియని వ్యక్తులు బోనాల ఉత్సవాల సందర్భంగా తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని బీఆర్‌ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల శిరీష, రాష్ట్ర సీనియర్ నాయకులు బద్దుల ఓం ప్రకాష్‌యాదవ్ అన్నారు. బోనాల వేడుకలను పురస్కరించుకొని కాచిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, కాచిగూడ పోలీస్‌స్టేషన్ సమీపంలో, నింబోలి అడ్డ ట్రాఫిక్ పీఎస్ సమీపంలో ఏర్పాటుచేసిన రెండు ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారని వారు తెలిపారు. ఈ ఫ్లెక్సీల ధ్వంసంపై కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.


నింబోలి అడ్డ ట్రాఫిక్ పీఎస్ వద్ద ఫ్లెక్సీని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు